# బ్యాంక్ బాబు

(కార్టూన్లు)

చేతన
హైదరాబాద్

**_BANK BABU_**
CARTOONS

**SHEKAR**

October -2004

PRICE:50/-

CHETANA
1-4-113
Bholakpur,Kavadiguda
Hyderabad- 500 080
Ph:27532811,Mobile:98493 78031

For copies:
Visalandhra,Disha,Prajasakthi

Printed at Sri Sai Tirumala Printing
Press, Chikkadapally,
Hyderabad

## మిత్రవాక్యం

**ఒక** సైగ... ఒక మాట... ఒకానొక కత... లేదా కవిత... ఇవన్నీ సమాచార వాహికలే. మరి అతి ప్రాచీన అక్షరానికి ఒక ఆధునిక రూపం ఏమిటి? 'చిత్రలిపి'నుంచి పుట్టిన అక్షరానికి ఆధునిక రూపమే కార్టూన్. తెలుగులో తలిశెట్టి రామారావు నుంచి ప్రారంభమైన కార్టూన్‌కు నేడు దినపత్రికల్లో ఉన్న స్థానమేమిటో ప్రత్యేకంగా ఎవరూ చెప్పనవసరం లేదు. 'చిత్రం-వ్యంగ్యం-ఒక వాస్తవం' కలిస్తే అదే కార్టూన్. నేడు కార్టూన్ లేకుండా దినపత్రికలను ఊహించలేము. పత్రిక తెరవగానే ఎవరైనా మొదట చూసేది కార్టూన్‌నే-ఇలాంటి ప్రసంగం ఎంతసేపైనా చెప్పొచ్చు కానీ దాదాపు ఇవన్నీ మీకు తెలిసినవే.

ముఖ్యంగా నా సహరంగ మిత్రుడు శేఖర్ తెస్తున్న 'బ్యాంకు బాబు' గురించే రెండు ముక్కలు చెపుతాను. ఈ పుస్తకం ఒకే వ్యక్తిపై గీసిన కార్టూన్ల సంకలనం. మనకు ఒకే అంశంపై రాసే కథా, కవితా సంకలనాలు తెలుసు కానీ ఇలాంటిది తెలియదు. ఇలాంటి తరహా తెలుగులో రాలేదు. కానీ అంతర్జాతీయంగా, జాతీయంగా పలువురు కార్టూనిస్టులు ఇలాంటి పొత్తాలు ఎన్నో అచ్చొత్తించారు.

మార్గరెట్ థాచర్, మేజర్‌లపై ఇలాంటి పుస్తకాలొచ్చాయి. జవహర్‌లాల్ నెహ్రూపై శంకర్ గీసిన కార్టూన్లు పుస్తకంగా వచ్చాయి. వి.పి. సింగ్ ప్రభుత్వంపై తాను వేసిన కార్టూన్లను సుధీర్ తెలాంగ్ పుస్తకంగా వేశారు. అంతకు ముందే ఇందిరాగాంధీపై రంగాగారి కార్టూన్ల సంకలనం, ఇంకా ఇంకా ముందే మహాత్మాగాంధీపై బ్రిటిష్ కార్టూనిస్ట్ డేవిడ్‌లో... ఇలా పలువురు వేశారు. ఆ నడకలో ఇప్పుడు శేఖర్... తెలుగులో మొదటివాడు.

శేఖర్ గీసిన 'ఒక వ్యక్తి' ఎవరంటే కవర్ పేజీపై చూసే ఉంటారు కదా. నల్లని జుట్టు. లోతుగా ఉండి లోతుగానే చూస్తున్నట్టుండే కళ్లు. మేధావిలాగో, బూచాడిలాగో స్పష్టంగానీ నెరిసిన గడ్డం. ఏ మాదిరి మనవి చేసుకుంటారో తెలియని గడగడ మాట్లాడే గడుసరి...రాష్ట్రాన్ని అత్యధిక కాలం తొమ్మిదేళ్ల పాటు పరిపాలించిన చంద్రబాబునాయుడు. ఆయన గురించే ఈ వర్ణన, ఈ పుస్తకమూనూ. ఆయన పాలనా కాలంలో ఆయన స్వభావాలూ...విధానాలు కలగలిసి రూపుదిద్దుకున్న కార్టూన్లు ఇందులో ఎన్నో ఉన్నాయి. ఏ నాయకుడి మీదయినా చాలామంది కార్టూనిస్టులు చాలా కార్టూన్లు గీసి ఉంటారు. కానీ చాలామంది చేయనిది శేఖర్ చేశాడు. ఆ కార్టూన్లలో కొన్ని ఏరి ఈ పుస్తకంగా కూర్చాడు. ఇలా ఒక వ్యక్తి మీద ఒక కుంచె గీసిన కార్టూన్ల సంకలనం ఇంతవరకు తెలుగులో నభూతో న భవిష్యతి అనలేను. ఎవరైనా ఈ ప్రక్రియను ఫాలో కావచ్చు కాబట్టి.

ఇక ఈ పుస్తకం గురించి... గతంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్థిక శాఖ మంత్రిత్వాలను నిర్వహించిన చంద్రబాబు 1996లో ఎన్టీఆర్‌ని దించి ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తీరు రాష్ట్రంలో అపూర్వం. ఈ తర్వాత ఆయన వామపక్షాలు, పత్రికల వారి మద్దతుతో స్థిరపడగలిగారు. (చంద్రబాబుకు వ్యతిరేకంగా కార్టూన్లు కూడా రాలేదు అప్పట్లో... పత్రికలంటే గుర్తొచ్చింది. 'పత్రికలన్నీ బాగానే అమ్ముడవుతున్నాయి' అన్నాడు శేఖర్ ఆమధ్యే. నేను ఆశ్చర్యంగా చూస్తుండగానే 'అన్నింటినీ బాబుగారే కొనేస్తున్నారు' అన్నాడు.) బాబు మెల్లగా తనదైన విధానాలలోకి వెళ్లారు. సరళీకృత ఆర్థిక విధానాలకు ఆంధ్రప్రదేశ్‌ను లాబరేటరీగా మార్చారు. కంప్యూటర్లు ముందుకొచ్చాయి. విజన్ 2020 రూపుదిద్దుకుంది. 'జన్మభూమి' కార్యక్రమం మొదలైంది. ఫ్లయిఓవర్లు, నాలుగులేన్ల రోడ్లు వచ్చాయి. హైటెక్ సిటీలు అవతరించాయి. తెలుగు సిఎం ఖ్యాతి అవని హద్దులు దాటింది.

చైతన్యం, ఆదరణ ముందుడుగు వేశాయి. ఎన్నికలొచ్చాయి. గెలిచాడు. సంస్కరణల వేగం పెరిగింది. విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. కాల్పులు జరిగాయి. ప్రపంచబ్యాంక్ బాబయ్యాడు. బాబే ప్రపంచబ్యాంకయ్యాడు. ఆకలిచావులు మొదలయ్యాయి. నిరుద్యోగులు బాబు పేరు రాసిపెట్టి మరీ ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులు ఆ బాటలో వరస కట్టారు. ఇదంతా ప్రజల దృష్టి. ఈ దృష్టికోణంనుంచి శేఖర్ గీసిన పుంఖానుపుంఖాలు కార్టూన్లలోంచి ఏరి వేసిన పుస్తకమే ఈ 'బ్యాంకుబాబు'. పుస్తకంలోనివన్నీ ఈ పరిణామాలను చెప్పకొచ్చేవే.

చంద్రబాబు పార్టీలో నెంబర్ వన్‌గా ఎదిగిన వైనంపై 101-100-49-2-1 స్థానాలకు ఎగబాకినట్టు చూపిన కార్టూన్ నాటి పరిణామాలను కళ్లకు కట్టించింది. కాకిపిల్లలా ఉన్న ప్రైవేట్ రంగానికి ప్రభుత్వం తల్లిగా మారి నిధులు తినిపిస్తున్న కార్టూన్ విధానాలకు అద్దం పడుతుంది. 'బెస్ట్ సీఎం అవార్డ్ రావడంపై ఆయన వేసిన చురక చాలా బాగుంది. 'ఓటు నోటు పిలుపుపై ఎన్నికల వ్యూహాన్ని ఎత్తిచూపే కార్టూన్. ప్రపంచబ్యాంక్ జి.ఓ.యే రాష్ట్ర ప్రభుత్వ జివోగా వేసిన కార్టూన్ విధానాల స్థిరీకరణను చెపుతుంది. సానుభూతి నీళ్లలోకి దూకిన చంద్రబాబు, నీళ్ల అడుగున రాళ్ల వ్యతిరేకతను తాకబోతున్న స్థితి ఫలితాలపై ముందుగానే ఊహించి వేసిన కార్టూన్. ఇలా చెప్పకుంటూ పోతే ప్రతి కార్టూన్ ఒక విషయాన్ని చెప్పేదే. ఒకింత నవ్వు విరిపించేదే. ఆలోచింపజేసేదే.

తన కార్టూన్‌లు నవ్వించడం కంటే ఆలోచింపజేస్తే చాలనుకునే శేఖర్, ఈ కార్టూన్లంటిలో ఆ ఫలితాన్ని నూరుశాతం సాధించాడు. ఈ కార్టూన్లను ఒక క్రమంలో పరిశీలిస్తే చంద్రబాబు స్వభావం, వ్యక్తిత్వం, పనితనం, ఎత్తుగడలు, వ్యూహాలు...ప్రతీదీ మనకు అవగతమవుతాయి.

శంకర్ తనపై గీసిన కార్టూన్లను చూసి జవహర్‌లాల్ నెహ్రూ కించిత్ కూడా నొచ్చుకోక నవ్వుకునేవారట. ఆనక ఆలోచించేవారట.

శేఖర్ గీసిన ఈ కార్టూన్ల చూసి బాబుగారు కూడా నవ్వుకునే ఉంటారు. ఇప్పుడు మరోమారు ఆయనతో సహా మనమంతా చూసి నవ్వుకుందాం. ఆలోచిద్దాం. ఆలోచనలు మార్చుకుందాం.

-కొండబాబు

ఎన్టీఆర్ మీద 'ఈనాడు'లో శ్రీధర్, 'ఉదయం'లో మోహన్‌లు ఎడాపెడా కార్టూన్లు వేస్తూ ఆంధ్ర దేశాన్ని రంజింపజేయడాన్ని చూసి, అలా మనమూ చేయాలని తెగ ఊపులో బయలు దేరిన వాళ్ళలో నేనూ ఒకణ్ణి. అయితే రాజకీయ కార్టూనిస్టుగా 'ప్రజాశక్తి'లో చేరడం, అపుడు ఆ పత్రిక యాజమాన్యమైన సిపిఎం పార్టీకి తెలుగుదేశంతో సహవాసం ఉండడం కారణాన మన పప్పులు ఉడకలేదు. అంటే ఎన్టీఆర్ మీద పెద్దగా కార్టూన్లు వేయలేకపోయానన్న మాట. ఈలోగా కార్టూనిస్టులకు మూడు పూటలా భోజనం పెట్టిన ఆయన కనుమరుగయ్యారు.

ఆ తర్వాత చిటపటలాడుతూ, దుమ దుమ లాడుతూ చంద్రబాబు ఎంటర్ అయ్యారు. ఇక కార్టూనిస్టులకు నూకలు చెల్లాయిరా బాబూ అని అంతా అనుకున్నారు, కాని కొన్నాళ్లకే ఎన్టీఆర్‌ని మరపించే లేవల్లో కార్టూనిస్టులకి పనిచెప్పారు బాబు. అయితే బపూనరీగా మాత్రం కాదు. ఎక్కువగా క్రూడ్ కార్టూన్లు వేయడానికే ఆయన పనికి వచ్చేవాడు. కొన్నాళ్ల తర్వాత 'ఐఎమ్మెఫూ రావే... అప్పలిచ్చీపోవే...' ప్రపంచ బ్యాంకు రావే... పాలన చేసిపోవే' అంటూ రాగాలాపన అందుకున్న చంద్రబాబు పసందైన కార్టూన్లు రావడానికి దోహదపడ్డాడు.

ప్రపంచీకరణ ప్రతినిధిగా జనం ముందుకు వచ్చి ఎవరికీ అర్థం కాక, మధ్య తరగతి వారికి హీరోగా మారాడు. నూటికి 70 శాతం ఉన్న అట్టడుగు వర్గాలకు మాత్రం అవస్థలు మొదలుపెట్టాడు, ఇక అప్పడు కార్టూనిస్టులంతా కాస్త హాస్యం తగ్గించి ఆయన క్రియేట్ చేస్తున్న గందరగోళాన్ని అర్థం చేసుకునే పనిలో పడ్డారు. ప్రజలవద్దకు పాలన మొదలుకొని కోటివరాల వరకు ఎన్నో పథకాలు... పరుగులు... ప్రహసనాలు... అన్ని మంచి కార్టూన్లు రావడానికి ఉపయోగపడ్డాయి.

విద్యుత్ ఉద్యమం, అంగన్‌వాడి ఉద్యమం, రైతుల ఆత్మహత్యలు, సెక్స్‌టూరిజమ్ వంటి అంశాలపై సీరియస్ కార్టూన్లు చాలా వచ్చాయి. రోడ్లు, ఫ్లైఓవర్లు అంటూ ప్రతీదానికి ప్రపంచ బ్యాంకు అప్పకు పరిగెత్తడం వంటి వాటితో బాబు జనంతో పలచనపడ్డాడు. అప్పటి వరకు ఆషామాషిగా కార్టూన్లు వేస్తున్న తెలుగు కార్టూనిస్టులు ఇహ సీరియస్ కార్టూన్లు మొదలు పెట్టారు.

ఇలా ప్రపంచ బ్యాంకు ప్రతినిధిగా ఉన్న చంద్రబాబు పాలనలోని కొన్ని అంశాలమీద, అలాగే ఆయన వ్యక్తిత్వాన్ని, ధోరణిని తెలుపుతూ ప్రజాశక్తి, ఆంధ్రప్రభలలో ఆయాసందర్భాలలో వేసిన కొన్ని కార్టూన్లతో ఈ సంపుటాన్ని మీ ముందుంచుతున్నాను. తొమ్మిదేళ్ళ చంద్రబాబు పాలనలోని అన్ని ఘట్టాలను చూపించే కార్టూన్లు ఇందులో లేవు. అయితే విధానాల పరంగా ఎక్కువ అంశాలను టచ్ చేసే కార్టూన్లు ఇందులో ఉన్నాయని మాత్రం "తెలియజేసుకుంటున్నాను"...

-శేఖర్



ప్రస్తుతం ప్రపంచంలో ఏ ఇజమూ లేదు. ఉన్నదల్లా 'టూరిజమే...' -చంద్రబాబు

శేఖర్




బ్యాంక్ బాబు



శేఖర్




బ్యాంక్ బాబు

శేఖర్




బ్యాంక్ బాబు



శేఖర్




బ్యాంక్ బాబు

శేఖర్







బ్యాంక్ బాబు 13

శేఖర్




బ్యాంక్ బాబు 14

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=134**